# Swachh Campus Ranking 2018

## Dravidian University has been ranked 9th amongst the cleanest Higher Education Institutions in the Country.

01-10-2018

ద్రావిడ విశ్వవిద్యాలయానికి దేశంలోనే స్వచ్ఛ క్యాంపస్ ర్యాంకింగ్‌లో 9వ స్థానాన్ని సాధించినట్లు వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ తెలిపారు. ఈ స్వచ్ఛ క్యాంపస్ ర్యాంకింగ్‌లకు సంబంధించిన భారతదేశం మొత్తం మీద 9 వేల విద్యా సంస్థలు దరఖాస్తులు చేసుకున్నాయి. వీటిలో 2వేల విద్యా సంస్థల్ని స్క్రూటినీ చేయగా... 200 విద్యా సంస్థలకు స్వచ్ఛభారత్ కమిటీ సభ్యులు పర్యటించి నివేదికలు సమర్పించారు. 200 విద్యాసంస్థల్లో మొదటి పది సంస్థలను ఎంపిక చేయగా వాటిలో ద్రావిడ విశ్వవిద్యాలయానికి 9వ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావులు వెళ్ళి అవార్డును కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు వారు మాట్లాడుతూ... కుప్పం ప్రాంతంలో విశ్వవిద్యాలయాని&్న ఏర్పాటు చేయడం అనేటువంటిది ఆనాటి ప్రభుత్వ నిర్ణయమైతే అనంతరం టిటిడి దేవస్థానం వారు ఇచ్చిన ఆర్థిక సహాయంతో చెట్లను నాటడం జరిగిందన్నారు. అప్పట్నుంచి వర్శిటీ క్యాంపస్‌ను శ్రీనివాసవనంగా పిలువబడుతోందన్నారు. పచ్చదనంతో అంచెలంచెలుగా ఎదుగుతూ వనం-మనం వంటి కార్యక్రమాల ద్వారా వేల చెట్లను క్యాంపస్‌లో నాటడం జరిగిందన్నారు. వర్శిటీలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చెక్‌డ్యామ్‌లు, పామ్‌పాంట్, ఇంకుడు గుంతలు, పచ్చదనం-పరిశుభ్రత వంటి వాటి ద్వారా ఇక్క చెట్లను బాగా వృద్ధి చెందడంతో ఇంతటి ర్యాంకును సాధించడానికి వీలైందన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్‌లో భాగంగా వర్శిటీ పరిశుభ్రంగా ఉంచుకుటూ ఇక్కడ ఉన్న ఉద్యోగులు, విద్యార్థులు బాధ్యతాయుతంగా ఉంటూ పరిశుభ్రతను పాటించడంతో ఈ స్థానాన్ని దక్కించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వర్శిటీ ఇంజనీరింగ్ విభాగం వారిని అభినందించారు.




| Rank | Institution | State |
|---|---|---|
| 1 | Symbiosis International University | Maharashtra |
| 2 | O.P. Jindal Global University | Haryana |
| 3 | KLE Academy of Higher Education & Research | Karnataka |
| 4 | Manipal University | Rajasthan |
| 5 | Sri Ramachandra Medical College & Research Institute | Chennai |
| 6 | Reva University | Karnataka |
| 7 | Shiv Nadar University | Uttar Pradesh |
| 8 | Lovely Professional University | Punjab |
| 9 | Dravidian University kuppam | Andhra Pradesh |
| 10 | Koneru Lakshmaiah Educational Foundation | Andhra Pradesh |


SWACHHATA HI SEVA
Government of India
SWACHH CAMPUS RANKING 2018
OF HIGHER EDUCATIONAL INSTITUTIONS
The Dravidian University, Kuppam, Chittoor has been ranked
Ninth amongst the cleanest Higher Educational Institutions in the
Country in the category University (Residential) and was
awarded on 1st October, 2018 at Hotel The Ashok, New Delhi.
Shri R. Subrahmanyam
Shri Prakash Javadekar


MHRD
Ministry of Human Resource Development
SWACHH CAMPUS RANKING 2018
AWARD FOR
MAINTAINING, PROMOTING AND ENCOURAGING
THE CULTURE OF 'SWACHHATA' IN
HIGHER EDUCATIONAL INSTITUTIONS IN THE COUNTRY
Dravidian University, Kuppam, Chittoor
Awarded on First Day of October 2018 at Hotel The Ashok, New Delhi




Hon’ble Vice-Chancellor and Registrar received the award from
Sri Prakash Javadekar, Hon’ble Minister, Human Resource Development,
Government of India at New Delhi.

